# ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

- అర్బన్ మున్సిపాలిటీలలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటాం
- టియుఎఫ్ఐడిసి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం
- అర్బన్ మున్సిపాలిటీలలో పనులు అలసత్వం జరగకుండా చూడాలి
- జీ.51 పథకం క్రింద మంజూరైన నిధులు రూ.409 కోట్లు
- అమృత్ పథకం క్రింద మంజూరైన నిధులు రూ.150 కోట్లు
- టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి4:** అర్బన్ మున్సిపాలిటీలలో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలనీ టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి అన్నారు. తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టియుఎఫ్ఐడిసి) చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని స్థానిక కార్యాలయంలో మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి అదేవిధంగా జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జీఓ.51,అమృత్ పథకాల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధ్భంగా టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి మాట్లాడుతూ....మున్సిపాలిటీలలో పనులు అలసత్వం జరగకుండా చూడాలన్నారు.నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే రానున్న రోజులలో ప్రత్యక్షంగా ఫీల్డ్ విజిట్ నిర్వహిస్తామని తెలిపారు.జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక మున్సిపాలిటీలలో సంబంధిత ఎమ్మెల్యేలతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.**జిఓ.51 పథకం క్రింద మంజూరైన నిధుల వివరాలు:** రంగారెడ్డి జిల్లాలోని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి రూ.15 కోట్లు,షాద్ నగర్ మున్సిపాలిటీకి రూ.61 కోట్లు,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి రూ.15 కోట్లు,శంకర్ పల్లి మున్సిపాలిటీకి రూ.36 కోట్లు,కొత్తూరు మున్సిపాలిటీకి రూ.37 కోట్లు,ఆమనగల్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు,జల్ పల్లి మున్సిపాలిటీకి రూ.10 కోట్లు, శంషాబాద్ మున్సిపాలిటీకి రూ.20 కోట్లు,ఆదిభట్ల మున్సిపాలిటీకి రూ.10 కోట్లు,తుర్కయంజాల్ మున్సిపాలిటీ రూ.25 కోట్లు,బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కి రూ.15 కోట్లు,జిల్లెలగూడ మున్సిపాలిటీకి రూ.15 కోట్లు,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కి రూ.15 కోట్లు,తుక్కుగూడ మున్సిపాలిటీ రూ.15 కోట్లు,తాండూర్ మున్సిపాలిటీకి రూ.49 కోట్లు, వికారాబాద్ మున్సిపాలిటీకి రూ.8 కోట్లు,పరిగి మున్సిపాలిటీకి రూ.4 కోట్లు,కొడంగల్ మున్సిపాలిటీకి రూ.9 కోట్లు,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కి రూ.25 కోట్లు. **అమృత్ పథకం క్రింద మంజూరైన నిధుల వివరాలు:** కొడంగల్ మున్సిపాలిటీకి రూ.3 కోట్లు,పరిగి మున్సిపాలిటీకి రూ.11 కోట్లు,వికారాబాద్ మున్సిపాలిటీకి రూ.8 కోట్లు,తాండూరు మున్సిపాలిటీకి రూ.20 కోట్లు,శంకర్ పల్లి మున్సిపాలిటీకి రూ.25 కోట్లు,ఆమనగల్ మున్సిపాలిటీకి రూ.23 కోట్లు,కొత్తూరు మున్సిపాలిటీకి రూ.13 కోట్లు,షాద్ నగర్ మున్సిపాలిటీకి రూ.20 కోట్లు,మేడ్చల్ సర్కిల్ కి రూ.27 కోట్లు మొత్తం రూ.150 కోట్లు.అలాగే కొత్తగా అమృత్ 2.0 ప్యాకేజ్ III క్రింద సంగారెడ్డి,రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్ నగర్ డివిజన్ లకు రూ.130 కోట్లు మంజూరయ్యాయి.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్లు విశ్వనాధ్ రాజు,చిన్నారావు, వెంకటేశ్వర్లు, జ్యోతిర్మయి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (పిఎచ్) విజయభాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ మహబూబ్ నగర్ సందీప్,రమణ మూర్తిలు పాల్గొన్నారు.

## తొలి అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఏసిపి ఎస్.చక్రపాణి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు) 4:** నూతన సం వత్స రాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలు గు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను పస్తం సాయి క్రిష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ ఎసిపి పోలీస్ స్టేషన్ కా ర్యాల యంలో ఎసిపిఎస్.చక్రపాణిచేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.

## బాల్య మిత్రుని కూతురు వివాహానికి చిన్ననాటి స్నేహితులు





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని హరిచంద్ర తండా గ్రామం మడిపల్లి మండలం నెక్కొండ జిల్లా వరంగల్ తేజావత్ విజేందర్ నాయక్- విజయ దంపతుల ప్రథమ పుత్రిక శిల్ప- వంశీ కుమార్ వివాహ వేడుకకు చిన్ననాటి బాల్య మిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. తేజావత్ దేవేందర్ నాయక్ బాల్యమితులైనటువంటి బొడ్డుపల్లి సతీష్ హనుమాన్ రేడియం ఫ్లెక్స్ ప్రింటింగ్ నెక్కొండ, బొడ్డుపల్లి సమ్మయ్య,కాగు రమేష్, సుధాకర్ కొయ్యడ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం బాల్య మిత్రుని కూతురు వివాహానికి హాజరై ఆశ్చర్యపరిచిన చిన్ననాటి స్నేహితులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## కొంతమంది వ్యక్తులు నాపై దుష్ప్రచారం

**- తప్పుడు వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం**
**- మాజీ సర్పంచ్ సరోజన కిషన్ నాయక్**

**తొలి అక్షరం/నర్సింహులపేట, 04 మార్చి:** కొంతమంది వ్యక్తులు నాపై దుష్ప్రచారం చేస్తూ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని గోల్ బోడుక తండా మాజీ సర్పంచ్ బాదావత్ సరోజన ఎంపీడీవో కిన్నెర యాకయ్యకు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం అధికారులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల నిర్మాణం మేరకు గ్రామ పంచాయతీ ప్రజల అనుమతితో ధన్ సింగ్ తండాలో నిర్మాణం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ భవనాన్ని అధికారులకు అప్పగించడం అయినదని, ఈ భవన నిర్మాణం కోసం 0.20 గుంటలు సర్వే నెంబర్ 265/6 గుంతల ఖాళీ స్థలాన్ని సుమారుగా 25 లక్షల విలువైనదిగా ఉచితంగా తండావాసులు ఇవ్వడం జరిగింది. కానీ సంవత్సరం తర్వాత కొంతమంది వ్యక్తులు నాపై దుష్ప్రచారం చేస్తూ తప్పుడు ఆరోపణ చేస్తున్నారని తెలియజేశారు. గతంలో గ్రామపంచాయతీ భవనంలేకపోవడంతో ఎంఈఓ అనుమతితో పాఠశాలలో గదిని వినియోగించడం జరిగిందని, పాఠశాల సమీపంలో 25 గుంటల సర్వే నెంబర్ 277/2 లో భూమిని బాదావత్ రమేష్ విక్రయించగా ఆ ఇట్టి స్థలంలో స్మశాన వాటిక, కాంపోస్ట్ యాడ్, నిర్మాణం చేయడం జరిగిందని పట్టి స్థలంలో భవన నిర్మాణానికి స్థలం సరిపోనందున అధికారుల అనుమతితో గ్రామపంచాయతీ పరిధిలోని ధన్సింగ్ తండాలో భవన నిర్మాణం చేసి అధికారులకు అప్పగించడం జరిగిందని ఆమె తెలిపారు. మాపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాదావత్ కిషన్ నాయక్, సునావత్ వెంకన్న, బాధావత్ రవి, భానోత్ సోమ్లా, భానోత్ కీమా, భానోత్ తరుణ్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ సిటీస్‌లుగా మున్సిపల్ కార్పొరేషన్‌లకు చోటు కల్పించాలి



- కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ కలిసిన చల్లా నరసింహా రెడ్డి
- టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి4:** తెలంగాణ రాష్ట్రంలోనే స్మార్ట్ సిటీస్ లు గా ఉన్న వరంగల్,కరీంనగర్ తోపాటు మిగతా మున్సిపల్ కార్పొరేషన్ లకు చోటు కల్పించాలని కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ కి వినతి పత్రాన్ని టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి అందజేశారు.గృహ నిర్మాణ,పట్టణ వ్యవహారాల శాఖ కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ ని టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంధ్భంగా కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ మాట్లాడుతూ...తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఈరోజు వరకు చల్లా నరసింహా రెడ్డి తనదైన శైలిలో సామాన్యులకు సేవలందిస్తున్నారు కొనియాడారు.స్మార్ట్ సిటీస్ లుగా మున్సిపల్ కార్పొరేషన్ లకు చోటు అవకాశం కలిపించడానికి కృషి చేస్తానని ఆయన సానుకూలంగా స్పందించారు అనంతరం టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనుల పురోగతి పైన త్వరలో ప్రత్యక్షంగా స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ఫీల్డ్ విజిట్ నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.కాంట్రాక్టర్లకు ఇబ్బంది కలగకుండా సకాలంలో వారి డబ్బులను చెల్లించటానికి రాష్ట్ర ప్రభుత్వం వారి సంస్థ ప్రత్యేక చొరవ తీసుకొని ఇటీవలే రూ.500 కోట్లు, త్వరలో రూ.1000 కోట్లు చెల్లించనున్నట్టు వారు తెలిపారు.

# తొలి అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన టీయుఎఫ్ఐడిసిఎల్ చైర్మన్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి4:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను పస్తం సాయి క్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి స్థానిక కార్యాలయంలో చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.



# ఇకపై నిఘా నేత్రంలో చించోడు గ్రామం

- సిసి కెమెరాలు ప్రారంభించిన షాద్ నగర్ ఏసిపి రంగస్వామి
- గ్రామస్తులను అభినందించిన ఏసీపీ

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్04:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసు వారి సూచన మేరకు చించోడ్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు. గ్రామస్థులు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను షాద్ నగర్ ఏసిపి రంగస్వామి ప్రారంభించారు.ఇట్టి ప్రారంభోత్సంలో పట్టణ సీఐ విజయ్ కుమార్ మరియు సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలి. ఇప్పటికే చించోడ్ గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేదం నడుస్తున్నది. సీసీ కెమెరాల ఏర్పాటు విశయంలో చించోడ్ గ్రామంను ఇతర గ్రామాలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



# రోడ్డు క్రాస్ చేస్తూ బస్టాండ్‌కు వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదం

- మహిళ తలకు దెబ్బ తగలడంతో హాస్పిటల్‌కు తరలింపు
- చికిత్స పొందుతూ మృతి

**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 04:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం, దాట్ల గ్రామం అయిన మృతురాలు అయిన దొనికెన సుభద్ర, వయసు 75 సంవత్సరాలు దాట్ల గ్రామం అనునామే తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం దంతాలపల్లికి వచ్చి తిరుగు ప్రయాణంలో నిన్నటి రోజు అనగా సోమవారం తేదీ 03.03. 2025 సాయంత్రం ఏడు గంటల సమయంలో వద్ద రోడ్డు క్రాస్ చేస్తూ బస్టాండ్ కు వచ్చే క్రమంలో వరంగల్ వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్లే AP16 TE 3344 నెంబరు గల లారీ నడిపే దాని డ్రైవర్ అయినా షేక్ మహమ్మద్ జలానా, కోయిలగూడెం, వెస్ట్ గోదావరి, ఆంధ్ర ప్రదేశ్ అతివేగంగా జాగ్రత్తగా తోలుకుంటూ వచ్చి, సుభద్ర కు టక్కరి ఇవ్వగా, ఆమెకు తలకు దెబ్బ తగలడంతో ఆమెను అజారా హాస్పిటల్ హనుమకొండకు తరలించగా చికిత్స పొందుతూ ఆమె రాత్రి 1000 గంటలకు చనిపోయినది. మృతురాలి కొడుకు దోనికేనా నగేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది అని స్థానిక ఎస్సై పిల్లల రాజు తెలిపారు.

# మదన్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ హన్మాండ్లు ఝన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/పెద్దవంగర మార్చి 4:** మండల కేంద్రం లోని పోచంపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ , ఎ ఎం సి డైరెక్టర్ మదన్మోహన్ రెడ్డి పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సమ్మగ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తల్లి నిర్మలమ్మ ఇటీవలే స్వర్గస్థులైన నేపధ్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మనోధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లొ మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ , ప్రధానకార్యదర్శి పొడిశెట్టి సైదులు. సీనియర్ నాయకులు.యూత్ నాయకులు ఓరుగంటి శతీష్ మండల ముఖ్య నాయకులు, శ్రీనివాస్.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 23వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇందిర కుటుంబానికి పరామర్శ

- రాంబాబు చిత్రపటానికి నివాళు అర్పించిన డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తొలిఅక్షరం/మార్చి 4 (నర్సంపేట):** నర్సంపేట పట్టణంలోని 23 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బాణాల ఇంద్ర భర్త బాణాల రాంబాబు అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమం లో భాగంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, బీజేవైఎం మాజీ నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగులు అంబేద్కర్,ఖానాపూర్ అధ్యక్షులు రాధారపు అశోక్,బీజేపీ నాయకులు తాళ్లపెల్లి రాము, తౌటం నిశాంత్,జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యాదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,బీజేవైఎం ఖానాపూర్ మండల అధ్యక్షులు హేమంత్, బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ సామల ప్రవీణ్ కుమార్,బత్తుల నాగరాజు,బూత్ అధ్యక్షులు అబ్బారబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

# దానం ధర్మస్య లక్షణం

- మోత్కూల గూడలో శ్రీ వినాయక, ఆంజనేయస్వామి విగ్రహ, పతిష్టాపన
- దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ.50,000 విరాళం
- విరాళం అందజేయడం పట్ల మోత్కులగూడ గ్రామస్తుల హర్షం



**తొలి అక్షరం/నందిగామ, మార్చ్04:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో నూతనంగా ప్రతిష్టిస్తున్న శ్రీ వినాయక హనుమాన్ విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ రూ. 50,000 విరాళంగా అందజేశారు. ఇట్టి విరాళాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకుల చేత అందజేశారు. గ్రామంలో నూతనంగా ప్రతిష్ట చేస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి, వినాయక విగ్రహ ప్రతిష్టాపనకు, ధ్వజస్తంభ ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ 50,000 రూపాయలను విరాళంగా ఇవ్వడం హర్షదాయకమని గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నుంచి గురువారం వరకు గ్రామంలోని దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు ఉంటాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. చివరి రెండు రోజులపాటు దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం, భజన కళాకారుల చేత భజన కీర్తనల ఆలాపన వంటి ప్రత్యేక దైవ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ భాగస్వాములై స్వామి వారి తీర్థ ప్రసాదాలను పొందాలని కోరారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- గ్రామ పార్టీ అధ్యక్షులు ఉపేందర్, బండారి వెంకన్న గౌడ్



**తొలి అక్షరం/పెద్దవంగర మార్చి 4:** మండలం లోని వడ్డేకొతపెల్లి గ్రామం లొ గత కొన్ని రోజుల క్రితం గ్రామ నివాసి తాటిపాల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా, నేడు మన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పేదల పెన్నిధి ఝాన్సీరాజేందర్ రెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతిని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పి,కుటుంబానికి ఆర్థిక సాయంగా 2500 రూపాయలు, 25 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగినది.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దంతాలపల్లి ఉపేందర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మీ కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులందరము మీకు కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు వెంకన్న, జాటోత్ వెంకన్న, పల్లపు శ్రీనివాస్,దంతాలపల్లి రవి, పోలేపాక పరమేష్,మాలే మోహన్ రావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి,భాష బోయిన యాకయ్య, శివరాత్రి సంపత్ కుమార్,సిరంశెట్టి ఉప్పలయ్య, నియోజకవర్గ మహిళా నాయకురాలు శివరాత్రి సుగుణమ్మ,గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు కేశ బోయిన మాధవి, మరియు చట్టు వెంకటేశం మాలోతు శీను తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్




**తొలిఅక్షరం/మార్చి,4( నర్సంపేట):** నర్సంపేట పట్టణంలోని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ ఈ సందర్భంగా..వరంగల్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు.వరంగల్ జిల్లా అధ్యక్షులు జాటోతు యాకుబ్ మొదటిసభ్యత్వాన్నితీసుకున్నారు,జర్నలిస్టులకు ఐదు లక్షల ప్రమాద బీమా కల్పిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సభ్యులు,దేవరాజు ఏకాంబరం, గుగులోత్ అమ్రు నాయక్, బానోత్ చంద్రు నాయక్ లకు,బానోత్ వెంకన్న నాయక్ రసీదులు ఇచ్చి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్య వేదిక నేత జాటోత్ కిషన్ నాయక్,శ్రావణ్ నాయక్, సుమన్ పాల్గొన్నారు.

# మోత్కూల గూడ హనుమాన్ దేవాలయం నిర్మాణానికి రూ.లు 3,2000 విరాళం

- గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు జెట్ట మహేష్ దేవాలయానికి విరాళం



**తొలి అక్షరం/నందిగామ, మార్చ్04:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండల, మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి మంగళవారం నా గ్రామానికి చెందిన జెట్ట బుచ్చయ్య కుమారుడు జెట్ట మహేష్ తమ వంతు రూ 32,000 ముప్పై రెండు వెయ్యిల రూపాయలు విరాళం ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమంతుని కృప అందరి పై ఉండాలని అంటూ గ్రామ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి తన వంతు సేవ చేసే భాగ్యం లభించడం తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూల గూడ హనుమాన్ దేవాలయం నిర్మాణానికి రూ. లు 3,100 విరాళం

- గ్రామ పాస్టర్ వానరసి మోష దేవాలయానికి విరాళం



**తొలి అక్షరం/నందిగామ, మార్చ్04:** రంగారెడ్డి జిల్లా, నందిగామ మండల, మోత్కూల గూడ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి మంగళవారం నా గ్రామానికి చెందిన పాస్టర్ వానరసి కిష్టయ్య కుమారుడు పాస్టర్ వానరసి మోష తమ వంతు రూ 3,100 మూ డు వెయ్యిల రూ.లు విరాళం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమ ంతుని కృప అందరి పై ఉండాలని అన్ని అందరి దేవుళ్ళు సమానమని అంటూ గ్రామ హను మాన్ దేవాలయ నిర్మాణానికి తన వంతు సేవ చేసే భాగ్యం లభించడం తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు.ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు చేయాలని అన్నారు.

# మోత్కూల గూడ హనుమాన్ దేవాలయం నిర్మాణానికి రూ.లు 21,000 విరాళం

- మోత్కూల గూడ గ్రామ ఈరమ్మొల్ల కుమార్ దేవాలయానికి విరాళం



**తొలి అక్షరం/నందిగామ, మార్చ్04:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండల, మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి సోమవారం నా గ్రామానికి చెందిన ఈరమ్మొల్ల సాయన్న కుమారుడు ఈరమ్మొల్ల కుమార్ తమ వంతు రూ 21,000 ఇరవై ఒక వెయ్యి రూ.లు విరాళం ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమంతుని కృప అందరి పై ఉండాలని అంటూ గ్రామ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి తన వంతు సేవ చేసే భాగ్యం లభించడం తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు.ఎంతో భక్తిశ్రద్ధలతో మోత్కూల గూడ గ్రామ పెద్దలు స్థానిక నాయకులు యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూల గూడ హనుమాన్ దేవాలయం నిర్మాణానికి రూ. లు11,000 విరాళం

- మోత్కూల గూడ గ్రామ ఎత్తిన శివ కుమార్ దేవాలయానికి విరాళం



**తొలి అక్షరం/నందిగామ, మార్చ్04:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండల, మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి సోమవారం నా గ్రామానికి చెందిన ఎత్తిన శరవయ్య కుమారుడు ఎత్తిన శివ కుమార్ తమ వంతు రూ 11,000 పదకొండు వెయ్యిల రూ. లు విరాళం ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమంతుని కృప అందరి పై ఉండాలని అంటూ గ్రామ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి తన వంతు సేవ చేసే భాగ్యం లభించడం తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు.ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు.ఎంతో భక్తిశ్రద్ధలతో మోత్కూల గూడ గ్రామ పెద్దలు స్థానిక నాయకులు యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. గ్రామ మాజీ సర్పంచి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన రైతులు



**తొలి అక్షరం/నర్సింహులపేట, 04 మార్చి:** మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు ఎస్సార్ఎస్పి కాలువల ద్వార చెరువులు, కుంటలను నీళ్ల నింపాలని మండల రైతులు తాసిల్దార్ నాగరాజుకు మార్పుంగు వీరన్న ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. పంట పోలాలు, నీళ్ల లేక ఎండి పోతున్నయి అని రైతులు ఆవేదన చెందుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుదుర్ల నాగరాజు, మంచాల శ్రీ శైలం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులు తప్పకుండా హాజరు...

**తొలి అక్షరం/కాటారం:** రేపు చిన్న కాళేశ్వరం కాలువ సర్వే గురించి ఆ ప్రాంతంలో భూములను సర్వే చేయడం జరుగుతుంది. కాబట్టి ఆ ఏరియాలో భూములున్న వారు తప్పకుండా ఉండవల్సిందిగ అదికారులు తెలియజేశారు. చిన్న కాళేశ్వరం కాలువలో పోయినటువంటి భూమిలో జెండాలు పాతడం జరుగుతోంది. కావున భూమి రైతులు అందుబాటులో ఉండవలెను అని సంబంధిత అదికారులు తెలియజేశారు.

